# రైతుల దోచుకుంటున్న"ఆక్వా సిండికేట్



చెయ్యేరు నుండి తరలి వెళ్లిన రైతులు

**కాట్రేనికోన పెన్ పవర్ మార్చి 22:**నేడు జరగనున్న వీరవాసరం తులసి కన్వెన్షన్ హాల్లో జరిగే ఆక్వా రైతుల సదస్సుకు చెయ్యేరు నుండి కార్ల ర్యాలీతో తరలి వెళ్లినట్లు ఎపి ఆక్వా రైతు సంఘం ఫెడరేషన్ సలహా దారుడు త్సవటపల్లి నాగ భూషణం పేర్కొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల మనుగడకు దూరం చేస్తున్న దళారీ వ్యవస్థ నుండి కాపాడాలన్నారు,

ఆక్వా రైతులకు కరెంటు సబ్సిడీలో గాని మేతల సబ్సిడీలో గాని రాయితీలు ఇవ్వాల్సిన ప్రభుత్వం నుండి ఏ విధమైన స్పందన లేక ఇటు దళారి వ్యవస్థ వలన అటు సిండికేట్ వ్యవస్థ వలన మధ్య ఆక్వా రైతుల విలవిలాడుతున్నారని నాగ భూషణం ఆరోపించారు,దళారి వ్యవస్థ నుండి ప్రభుత్వం రైతు సమస్యలపై పూర్తిగా తాత్సారం చేస్తుందంటూ ఆక్వా రైతులు మండిపడుతూ చేసేదేమీ లేక ప్రభుత్వంపై ఉద్యమించడానికి ఉద్యమ బాటకు సిద్ధ పడుతున్నారని నాగ భూషణం పేర్కొన్నారు,

పెన్ పవర్

కాకినాడ

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# బ్రాహ్మణ కుటుంబానికి న్యాయం చేసిన ఆత్రేయపురం గ్రామ పెద్దలు





✷ శివాలయం పునర్నిర్మాణానికి అడ్డంకులు తొలగింపు

**ఆత్రేయపురం, పెన్ పవర్ మార్చి 22:**మండల కేంద్రమైన ఆత్రేయపురం గ్రామంలో శివాలయం పునర్నిర్మాణానికి సంబంధించి బ్రాహ్మణ కుటుంబ నివాసం తొలగింపు అంశంపై ఆదివారం శివాలయ ప్రాంగణంలో గ్రామ పెద్దలు, బ్రాహ్మణ సంఘం పెద్దలు, స్థానిక ప్రముఖులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఇరువర్గాలు పరస్పరం తమ అభిప్రాయాలను వివరించారు.శివాలయం పునర్నిర్మాణం, గ్రామాభివృద్ధి పనులు చేపట్టే క్రమంలో ఆలయానికి ఆనుకుని ఉన్న బ్రాహ్మణ కుటుంబ నివాసం తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడినట్లు గ్రామ పెద్దలు వివరించారు. అయితే, ఎన్నో సంవత్సరాలుగా అక్కడ నివసిస్తున్న ఆ కుటుంబానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగకుండా భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబానికి సరైన న్యాయం చేయడంతో పాటు, అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా ఉండేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘం పెద్దలు మాట్లాడుతూ, ఆలయ పునర్నిర్మాణం అభివృద్ధి పనులకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే ఒక కుటుంబానికి నష్టం కలగకుండా సమస్యకు పరిష్కారం కనుగొనాలని కోరారు. బాధిత కుటుంబానికి తగిన రీతిలో ప్రత్యామ్నాయం లేదా న్యాయం కల్పించాలనే విషయాన్ని ప్రధానంగా ప్రస్తావించారు.గ్రామ పెద్దలు సానుకూలంగా స్పందిస్తూ, ఈ విషయంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోబోమని, పరస్పర చర్చల ద్వారానే సమస్యను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. దీంతో సమావేశం సానుకూల వాతావరణంలో సాగింది. ఇరువర్గాలు కూడా గ్రామంలో శాంతి సామరస్యం కొనసాగాలని, శివాలయం పునర్నిర్మాణం అందరి సహకారంతో ముందుకు సాగాలని అభిప్రాయపడ్డాయి.సమావేశం బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామన్న గ్రామ పెద్దల హామీతో బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు .

## నల్లా ను పరామర్శించిన మాజీ ఎంపీ చింత అనురాధ



**కాట్రేనికోన పెన్ పవర్ మార్చి 22:** కాట్రేనికోన మండలం ఇఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కాట్రేనికోన మండలం వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు నల్లా నరసింహామూర్తి నివాసం వద్ద అమలాపురం మాజీ ఎంపీ చింత అనురాధ మర్యాదపూర్వకంగా కలిసి యోగక్షేమాలను పార్టీ గ కార్యక్రమాలు గురించి అడగడం జరిగింది కోలుకోవాలని ఆమె వెంట జడ్పిటిసి నేల కిషోర్, స్థానిక సర్పంచ్ గంటి వెంకట సుధాకర్, ఎంపీపీ కోలాటి సత్యవతి సత్యం రాష్ట్ర వైయస్సార్ పార్టీ నాయకులు దొరబాబు, అయితా బత్తుల శ్రీనుబాబు, నల్ల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా లక్కీ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ప్రారంభం

## గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తికి వేదికగా లక్ష్మణ్ దుర్గాప్రసాద్ ప్రయత్నం





**కొత్తపేట ,పెన్ పవర్, మార్చి 22:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయాలనే సంకల్పంతో లక్కీ మోటార్స్ సంస్థ అధినేత లక్ష్మణ్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో "లక్కీ ప్రీమియర్ లీగ్ (ఎల్‌పీఎల్) సీజన్-1" క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ప్రముఖులు చిత్రపు కామేశ్వరరావు గారి స్ఫూర్తితో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ అంబాజీపేట మండలం చిన్నలంకలో పది ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రౌండ్‌లో ప్రారంభం కావడం విశేషం.ఈ టోర్నమెంట్‌లో మొత్తం 30 జట్లు పాల్గొంటుండగా, పది రోజులపాటు ఉత్సాహభరితంగా పోటీలు కొనసాగనున్నాయి. ఈ లీగ్‌కు ఎంట్రీ ఫీజు రూ.2000గా నిర్ణయించగా, విజేత జట్టుకు రూ.30,000, రన్నరప్‌కు రూ.15,000 నగదు బహుమతులు ప్రకటించారు. అదనంగా "మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్", "మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్", "బెస్ట్ బ్యాట్స్‌మన్", "బెస్ట్ బౌలర్" వంటి విభాగాల్లో పురస్కారాలు ఏర్పాటు చేసి క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తున్నారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో మోడేకుర్రు గ్రామ సర్పంచ్ కుడిపూడి రామలక్ష్మి, వెంకటేశ్వరరావు గ్రౌండ్‌లోని అమ్మవారి వేప చెట్టుకు కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కటింగ్ చేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడం ద్వారా క్రమశిక్షణ, జట్టు ఐక్యత, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. గ్రామీణ స్థాయి నుంచే ప్రతిభావంతులైన క్రీడాకారులను తయారు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.పుల్లేటికుర్రు గ్రామ సర్పంచ్ జల్లి బాలరాజు మాట్లాడుతూ ఇలాంటి టోర్నమెంట్లు యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని, క్రీడల ద్వారా మంచి భవిష్యత్‌ను నిర్మించుకోవచ్చని అన్నారు. ఉప సర్పంచ్ బీర రవి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌కు గ్రౌండ్ సమకూర్చి సహకరించిన మోడేకుర్ర గ్రామ పంచాయతీ సర్పంచ్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

కోనసీమ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి క్రీడాకారులను ఆహ్వానించడం ద్వారా ఈ లీగ్‌కు విస్తృత స్పందన లభిస్తోంది. పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, క్రీడాభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గ్రామీణ యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయాలనే లక్ష్యంతో స్వంతంగా ఈ లీగ్‌ను నిర్వహిస్తున్న లక్ష్మణ్ దుర్గాప్రసాద్ కృషి అభినందనీయం. ఆయనలాంటి వ్యక్తులు ముందుకు రావడం ద్వారా గ్రామీణ క్రీడాకారులకు కొత్త అవకాశాలు లభించడంతో పాటు, భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదిగే క్రీడాకారులు తయారయ్యే అవకాశాలు మెరుగవుతున్నాయని క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# లకవరపుపేటలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీ!



ముగ్గురికి గాయాలు ఒకరి పరిస్థితి విషమం





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 22:**గూడెంకొత్తవీధి మండలంలోని లక్కవరపుపేట గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు. స్థానికులు అందించిన వివరాల మేరకు.. లకవరపుపేట పంచాయతీ కొడిసింగి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనంపై పెదవలస వైపు వెళుతుండగా అదే పంచాయతీలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మరో ఇద్దరు యువకులు మరో ద్విచక్ర వాహనంతో ఎదురుగా వస్తున్నారు. సచివాలయం సమీపంలోని స్మశాన వాటిక ప్రధాన రహదారిపై ఈ రెండు వాహనాలు అకస్మాత్తుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని స్థానికులు పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఆ ముగ్గురిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

01

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

క్లాసిఫైడ్ యాడ్స్

కేవలం

యాడ్ 100/-కే

' ఐదు రోజులకు '

'4 సెం.మీ 4 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి

# ఘనంగా చుండ్రు శ్రీహరి చౌదరి జన్మదిన వేడుకలు






**కాజులూరు, పెన్ పవర్, మార్చి 22:**నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఆదివారం చుండ్రు శ్రీహరి చౌదరి జన్మదిన వేడుకలు కాకినాడ, గొల్ల పాలెం లో ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొట్లూరి సత్యవతి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చుండ్రు వీర్రాజు చౌదరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ముందుగా కేక్ కట్ చేసి, అనంతరం స్థానిక వినాయక ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. తర్వాత అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజ్ ద్వారా పేదలకు ఉదయం టిఫిన్లు, మధ్యాహ్న భోజనం, సాయంత్రం టిఫిన్లు ఏర్పాటు చేశారు. అదేవిధంగా పేదలకు చీరలు, దుప్పట్లు, బియ్యం ప్యాకెట్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు మాట్లాడుతూ, చుండ్రు వీర్రాజు చౌదరి,భార్య భాగ్యలక్ష్మి దంపతుల కుమారుడు చుండ్రు శ్రీహరి చౌదరికి రాష్ట్ర కమిటీ తరపున మరియు తన తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజులు ఆర్భాటాలకు పరిమితం కాకుండా, ప్రతి పేదవారికి అండగా నిలవాలని సూచించారు.అదేవిధంగా రామచంద్రపురంలో చుండ్రు వీర్రాజు చౌదరి గత ఐదు సంవత్సరాలుగా పేదలకు అండగా నిలుస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తెలుగుదేశం పార్టీతో పాటు ఫౌండేషన్‌ను ముందుకు తీసుకెళుతున్న తీరు ప్రశంసనీయం అని పేర్కొన్నారు.అలాగే గొల్ల పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వీర్రాజు చౌదరి,డాక్టర్ సౌజన్య సమక్షంలో రోగులకు పండ్లు,కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాలాడి వెంకటేష్, పేర్ల సత్తిబాబు, పేర్ల సంతోష్ కుమార్, ఫౌండేషన్ సభ్యులు, వీర్రాజు చౌదరి అభిమానులు కొల్లి హనుమంతు చౌదరి, కోట తాతబ్బాయి, అంగర శ్రీను, పెంకే అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

